

పాపం, పుణ్యం, అదృష్టం, దురదృష్టం, యోగం, సిద్ధాంతాలని అతి తేలిగ్గా కొట్టిపారెయ్యడానికి అలవాటు పడిపోయినవే అనుకోవాలి! తనెప్పో మహా పాపాల కర్మ — ఇట్లాంటివన్నీ బూర్జువా సనాతన పదిన రంగారావువంటి భౌతికవాదికి అంధత్వం వెయ్యడంవల్లే తనకి భయంకరమైన అంధత్వం ప్రమాదించే మూర్ఖంగా సృష్టించబడ్డ మూఢ సంప్రదాయంతో నాటిమీద నమ్మకం కలగడం ఓ సంప్రదాయంలో ఉంటుందనే అనుమానం కలిగిం దతనికి




రంగారావు కళ్ళు చాలా పెద్దవి. చిన్నప్పుడవి అందంగా కలవరేకుల్లా ఉండేవి. యౌవనం వచ్చేక యౌవనవతుల అందాన్ని అవలోకించేవి!

తాగుడు మొదలెట్టేక ఎఱ్ఱజీర లేర్పడ్డా యా కళ్లల్లో! కళ్ళల్లో, ఎఱ్ఱజీర లేర్పడ్డాకే పెళ్ళి అయిం దతనికి. అతని పెళ్ళాం పేరు రాధ.

సనాతన సంప్రదాయాలకు విలువ ఇచ్చే భార్యనా స్త్రీగా ఆధునిక సమాజం రాధను గుర్తించింది. గుర్తించి అసహ్యించుకుంది!. . . ఆమె తత్త్వం మారకుంతకాలం భర్తమూలకంగా ఆమె కా బాధలు తప్పవని సిద్ధాంతీకరించింది!

ఆమె సుఖపడాలంటే. . .

"భర్త నెదిరించి లొంగదీసుకోవాలి. లొంగి రాక పోతే విడాకులిచ్చెయ్యాలి!" ఈ ధోరణిలో హితోపదేశం చేశారు కొందరు.

ఈ రకమైన హితోపదేశం ఆమె బుఱ్ఱకెక్కలేదు. భర్త నెదిరించేఁదుకుగాని, అతనికి విడాకు లిచ్చేందుకుగాని ఆమెకు మనస్కరించలేదు. అందు కామెకు మనస్కరించకపోడానికి ప్రధాన కారణం పిరికి తనమేనని భావించేరు కొందరు! కాని మరికొందరు భార్యనా సనాతన సంప్రదాయాలపై ఆమెకు గల ప్రగాఢమైన విశ్వాసమే అందుకు హేతువయి ఉంటుం దని భావించేరు!. . . హేతువేదయినప్పటికీ మన ప్రాచీన పురాణాలలో పేర్కొనబడ్డ కొంతమంది పతివ్రతలలా జీవించడానికే ఆమె ప్రయత్నిస్తోంది!

తాగుబోతు, జూదగాడు, వ్యభిచారి, వంచకుడు, దుర్మార్గుడు అయిన భర్తను గౌరవించే స్త్రీని చూసి ప్రశంసించేవాళ్ళకంటే అధిక్షేపించేవాళ్ళే నేటి సమాజంలో అధికం.

ఎంత చేయూత నిస్తున్నా, పడుతున్న బాధల్లోనించి

భగవంతుని భక్తితో కొందరు, భయంతో కొందరు స్మరిస్తుంటారు. అనుభవిస్తున్న కష్టాలు గడిచి గట్టెక్కాలని కొందరు కోరితే, భౌతిక సుఖాలకు, భోగాలకు లోటు రాకుండా చేయమని భగవంతునికి లంచాలిచ్చి, స్తోత్ర పాఠాలు చదువు తారు కొందరు. ఆ భగవంతుడు సైతం ఎవరి కర్మలకు వారినే వదలివేస్తాడు.

విముక్తి పొందేటందుకు ప్రయత్నించని భార్యనా స్త్రీలను గురించి విచారించవలసిన అవసరమేమీ లేదని అభ్యుదయవాదులుగా చెలామణీ అవుతున్న కొంతమంది ఉద్దేశ్యం.

"నీ శక్తి అంతా ఉపయోగించి నీ భర్త నెదిరించి లొంగదీసుకో. లొంగిరాకపోతే విడాకులిచ్చేయి!. . . అదీ చేతకాకపోతే నీకు నచ్చిన వాడెవడితోనైనా లేచిపో! సుఖపడడానికి మానవులు చేసే పనేదయితే ఉందో అదే ధర్మం!. . . నీ సుఖంకోసం నువ్వు చేసే ఏ పనీ దోషభూయిష్ఠమయినది కాదు. నీలో కుళ్ళుకంపు కొడుతున్న భార్యనా భావాలను విప్లవాత్మకమైన భావాలతో ధైర్యంగా తుడిచిపారేసి సుఖించు." ఈ ధోరణిలో రాధకు సలహాలిచ్చేరు కొందరు.

'వీరి సలహా ననుసరించి అతన్ని నే నెదిరిస్తే నాకు తప్పక సుఖం లభ్యమవుతుందంటారా?. . . అందువల్ల

**ఆకుండి నారాయణమూర్తి**

మరికొన్ని విషాదకరమైన సమస్య లుత్పన్నమవడానికి అవకాశం లేదంటారా? ఒక రకమైన కష్టాల కలవాటు పడిన నేను, అప్పుడు మరికొన్ని కష్టాలకు కొత్తగా అలవాటుపడవలసిన గతి ఏర్పడవచ్చేమో!. . . ఇంతకీ నా కర్మ ఎలాగుంటే అలాగే జరుగుతుంది. ఈ భర్తతో నేను సుఖపడలేదుకదా అని మరో వ్యక్తితో నేను లేచిపోతే అతనుమాత్రం నన్ను సుఖపెడతాడనే నమ్మకం ఏమిటి?. . . మోజు తీరేక అతను నన్నితని కన్నా ఘోరంగా బాధిస్తే నేనప్పుడు చేసేదేముంటుంది? నే నే జన్మలోనో చేసిన పాపఫలితానుభవం పూర్తి అయితే నేను సుఖపడవచ్చేమో!. . . లేదా ఈ జన్మ కిక ఇంతే!' రాధ మనస్తత్త్వం ఈ తీరులో ఉంది.

రంగారావు ప్రవర్తనను చూసి అసహ్యించుకొని, అతన్ని సరిదిద్దడానికి కొంతమంది అతని ఆత్మీయులు ప్రయత్నించకపోలేదు! కాని ప్రయోజనం లేకపోయింది.

కళ్ళున్నంతకాలం సత్యాన్ని గమనించగలిగే శక్తి అతనికి లేకపోయింది!. . . సుఖం దంకోసమే మనిషి పుడతాడని, సుఖించడంకోసం చేసే ఏ పనిలోను దోషం లేదని అతని ఉద్దేశ్యం!. . . అతని దృష్టిలో సుఖపడడమంటే పంచేంద్రియాలకూ సంబంధించిన సంతృప్తి!. . .

ఆ పంచేంద్రియాలలోనూ అతి ప్రధానమైనవి కళ్ళు.

రంగారావు కళ్ళు చెడిపోయేయి.

బాహ్యదృష్టి, అంతర్దృష్టి అని దృష్టి రెండు రకాలు.

బాహ్యదృష్టికి ఆనని విషయాలెన్నో అంతర్దృష్టికి ఆనతాయి.

బాహ్యనేత్రాలు భోగలాలసను ప్రేరేపించేవాటిని మాత్రమే చూడగలవు. కాని బాహ్యనేత్రాలతో చూడ శక్యంకాని పరమాత్మ స్వరూపాన్ని అంతర్నేత్రాలు చూడగలవు.

ఈ ప్రపంచంలో బహు కొద్దిమందికో మాత్రమే ఈ రెండు రకాలైన నేత్రాలు ఒకే సమయంలో పనిచేయగలిగే స్థితిలో ఉంటాయి. కాని అధిక సంఖ్యాకులలో అంతర్నేత్రాలు సాధారణంగా మూసుకుపోయే ఉంటాయి.

వార్ధక్యదోషంవల్ల అంధత్వం రావడం సహజం! రంగారావు ముసలివాడు కాడు. నడియౌవనంలో ఉన్నాడు.

తాగుడు అధికమవడంవల్లో, మరేకారణంవల్లోగాని కళ్లల్లో మొదట తెరలు కమ్మేయతనికి. డాక్టరికి చూపిస్తే అతనేదో మందు కళ్ళల్లో వేసి, ఫరవా లేదన్నాడు. ఆ తరవాత అతని కళ్లల్లో పువ్వులు వేసేయి. పూర్తిగా అంధుడయ్యేడు. అప్పుడా డాక్టరు మరి లాభం లేదన్నాడు!

కర్మానుభవం అంటే ఏమిటో అప్పుడతనికి అవగత మయింది. తను అంతవరకూ చేసిన పాపాల ఫలితమే ఈ అంధత్వమయివుంటుందనే అనుమానం కలిగిం దతనికి.

స్వసుఖంకోసం తను అంతవరకు గడిపిన జీవితం పాపభూయిష్ఠమైనదా? కాదా? అని ఆలోచించేటందు కతని కప్పుడు బాగా తీరిక చిక్కింది.

విద్యార్థి దశలో క్రమశిక్షణను అతిక్రమించి

ఉపాధ్యాయులపట్ల, ఆడపిల్లలపట్ల తనెంత అసభ్యకరంగా ప్రవర్తించినదీ అప్పు డతనికి గుర్తుకి వచ్చింది. అమాయికలైన ఆడపిల్లలను తనెలా వంచించి వాళ్ల శీలాన్ని చెడగొట్టినదీ అప్పు డతని స్మృతిపథంలోం వచ్చింది.

మరి కాస్త పెద్దవాడయ్యేక పెళ్లాడతానని నమ్మించి, ఓ యువతి శీలాన్ని చెడగొట్టి తనకేమీ తెలీదన్నట్లు సుప్‌చుప్‌గా తప్పుకొని, ఆమె ఆత్మహత్యకు తనెలా కారణభూతుడైనదీ తలుచుకొని అప్పుడు పశ్చాత్తాపపడ్డాడు.

ఇకపోతే తనలోని హద్దుమీరిన కామవాంఛను తీర్చడాని కంగీకరించని యువతులను తనెలా అవమానపరిచి, వాళ్లపై నీలాపనిందలు వేసి, వాళ్ల జీవితంలో నిప్పులు చెరిగేదో స్మరించి అప్పుడు బాధపడ్డాడు.

తప్పతాగి అడ్డమైన సానులతోటి పేకాట, శరమూ లేకుండా తనెలా కులికినదీ తలుచుకొని అప్పుడు పిచ్చిపడ్డాడు!

ఇలా ఎన్నెన్నో సంఘటనలు అతని స్మృతిపథంలో వచ్చి అతన్ని కలవరపెట్టినాయి.

ఇకపోతే తన భార్య అయిన రాధ విషయంలో కళ్లున్నంతకాలం తను ఎంత అమానుషంగా ప్రవర్తించినదీ తలుచుకొని అప్పుడెంతో పశ్చాత్తాపపడ్డాడు. అప్పుడు పశ్చాత్తాపపడడంవల్ల పాపపరిహారమవదని కూడా అనుకొన్నాడు.

కళ్లున్న రోజుల్లో తను రాధను ఎంత నీచంగా, నికృష్టంగా చూసేవాడో, అంత నీచంగాను, నికృష్టంగాను అంధుడైన తనను ఆమె చూసినప్పుడే తను చేసిన పాపాలకు తగిన శిక్ష అనుభవించినట్లవుతుంది. అప్పుడు తను చేసిన పాపాల భారం కొంతలో కొంతయినా తగ్గవచ్చుననుకున్నాడు!. . . కాని అతననుకున్న విధంగా నిజంలో అతను చేసిన పాపాలభారాన్ని తగ్గించడానికి రాధ పూనుకోలేదు. అతనికి కళ్లు పోయినదగ్గిరనించి అతని కళ్లల్లోనే ఆమె జీవిస్తోంది!. . . కళ్లున్నంత కాలం తనామె నెంతో క్రూరంగా హింసించిన నేరానికి తగినవిధంగా తనను శిక్షించేటందు కామెకు మంచి అవకాశమే వచ్చింది. వచ్చిన ఈ అవకాశాన్ని ఆమె సద్వినియోగపరుచుకొని తనపై పగ సాధించడానికి పూనుకొనుంటే తన కెంతో తృప్తిగా ఉండేది! కాని తనకు సంప్రాప్తించిన ఈ అంధత్వాని కామె ఎంతో కుమిలిపోతూ, తనకు మళ్లీ దృష్టి రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ తన సేవ చేస్తూండడమనేది నేటికాలపు సతీత్వ లక్షణంగా అతని కగుపించలేదు! అది పురాణకాలపు పతివ్రతాలక్షణంగా అతని కగుపించింది.

ఆ సందర్భంలో అతను తన భార్య అయిన రాధతో వాత్సల్యపూరితమైన ప్రేమమాధుర్యాన్ని రుచిచూసేడు. ఆమె నొక దేవతగా భావించేడు. అదే భావంతో ఆరాధించేడు!

భర్తలో వచ్చిన ఈ మార్పుకు రాధ ఉక్కిరిబిక్కిరయింది. ఆనందంతో ఆమె నేత్రాలు అశ్రుపూరితా లయేయి.

కళ్లున్నంతకాలం కన్నూ మిన్నూ గానకుండా ఓ జ్ఞానాంధుడుగా ప్రవర్తించిన తన భర్తని, ఓ అంధుడుగా చేసి అతనిలో జ్ఞానజ్యోతిని వెలిగించడంలో ఆ పరమేష్టి సంకల్పమేమిటో ఆమె కవగతం కాలేదు! భర్తకు మళ్లీ దృష్టిజ్ఞానాన్ని ప్రసాదించమని భగవంతుణ్ణి మనసూర్తిగా ప్రార్థించసాగిం దామె.

"మళ్లీ నాకు బాహ్యదృష్టి లభిస్తే, నేను మళ్లీ వెనకటి మనస్తత్వంగల మనిషి నయిపోవచ్చు. అటువంటి బలహీనత నాలో ఉంది. అంచేత జీవితాంతం వరకూ నే నిలా అంధుడుగా ఉండిపోవడమే నీ కృష్టి దృష్ట్యా మంచిదేమో!" అని అన్నాడు రంగారావు.

"అదేం మాట?. . . మరేం ఫరవాలేదు!. . . అదృష్టం బాగుండి మళ్లీ మీకు దృష్టి వచ్చినా ఇప్పుడు నాపై మీ కేర్పడ్డ ఈ ప్రేమభావం ఇక ఎప్పటికీ కలుషితం కాదని నా నమ్మకం!. . . నా మొర ఆలకించి భగవంతుడు మీకు తప్పక దృష్టి జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు!" అంది రాధ.

"రాధా!. . . నువ్వు మామూలు మానవస్త్రీవి కావు!. . . దేవతాస్త్రీవి!" అంటూ ఆమెను బిగియార కౌగిలించుకున్నాడు రంగారావు.

రాధ తనువు ఆనందంతో పులకించింది. మధురాతి మధురమైన దివ్యానుభూతిని పొందిం దతని కౌగిట్లో!

తను చేసిన పూజలు ఫలించడంవల్లే తన భర్తకి మళ్లీ దృష్టిజ్ఞానం వచ్చిందని రాధ నమ్మకం!

భౌతికవాదాన్ని విడనాడి ఆధ్యాత్మిక దృక్పథంతో భగవన్నామస్మరణ తను చెయ్యడంవల్లే తనకు మళ్లీ పోయిన దృష్టి లభ్యమయిందని రంగారావు నమ్మకం!

కేవలం తన అపారమైన ప్రజ్ఞావిశేషాలవల్లే తను చేసిన ఆపరేషను జయప్రదమయి అతనికి పోయిన దృష్టి మళ్లీ లభించిందని ఆ ఐ స్పెషలిస్టు నమ్మకం!

ఎవరి ప్రభావంవల్లనయితేనేంగాని రంగారావుకి మళ్లీ చూడగలిగే శక్తి లభించింది.

కొన్నాళ్లవరకూ అతని బాహ్యనేత్రాలకి రాధ బాగానే కనిపించింది.

కాని అలా ఎంతోకాలం బాగా కనిపించలేదు! అతని అంతర్నేత్రాలకు క్రమక్రమంగా ఒక రకమైన దృష్టి దోషం ఏర్పడింది. అప్పటినించి అతని బాహ్యదృష్టికి రాధ అంత బాగా కనిపించడం మానేసింది!

అంధుడుగా ఉన్నంత కాలం రంగారావు భగవంతుణ్ణి ఎంతో భక్తితో ఆరాధించేడు. అయితే ఇప్పుడుకూడా ఆరాధిస్తున్నాడు — భక్తితోకాదు. భయంతో!. . . ఏదో ఓ రకంగా ఆరాధించకపోతే మళ్లీ తనని భగవంతుడు గుడ్డివాడుగా చేసేస్తాడేమోనని అతని భయం. అంటే ఇప్పు డతనిలో ఉన్నది దైవభక్తి కాదు, దైవభీతి!

భగవంతుడు స్తోత్రప్రియుడని, ఏవో ముడుపులు చెల్లించుకుంటూ నిత్యం నామస్మరణ చేస్తూంటే, చేసే పాపాలన్నింటినీ హరించేస్తూంటాడనే నమ్మకం కలిగిం దతనికి. ఈ రకమైన నమ్మకం ఈనా డీ ప్రపంచంలో బాగా వ్యాప్తిలో ఉంది. నైతిక పతనానికి బహుశః ఈ రకమైన నమ్మకమే కొంతవరకూ కారణమేమో!

రంగారా విప్పుడు ఏ రకమైన భావంతో భగవంతుణ్ణి ఆరాధిస్తున్నప్పటికీ, రాధమాత్రం మొదటినించి ఏ రకమైన భక్తిభావంతో భగవంతుణ్ణి ఆరాధిస్తున్నదో అదే రకమైన భక్తిభావంతో భగవంతుణ్ణి ఆరాధిస్తున్నది. ఆమె ప్రస్తుతం—ఉన్నస్థితినిబట్టి చూస్తే ఆమెకు త్వరలోనే మోక్షం రావచ్చనిపిస్తూంది. . . ★


ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

ప్రకటన రేట్లు

కాజువల్: కాలం సెం. మీ. 1 కి రు. 7-50
కంట్రాక్టు: కాలం సెం. మీ. 1 కి రు. 6-80
250 సెం. మీ.లు, ఆపైన
ప్రకటనకు కనీస స్థలం
సిం. కాలం 5 సెం. మీ.లు

అట్ట పేజీలు:

4 వ పేజీ - రెండు రంగులు
కాజువల్: ప్రకటన 1కి రు. 1,100/-
కంట్రాక్టు: ప్రకటన 1కి రు. 950/-
(కనీసం 6 ప్రకటనలు)

2 వ పేజీ, 3 వ పేజీ -
ఒక రంగు
కాజువల్: ప్రకటన 1కి రు. 700/-
కంట్రాక్టు: ప్రకటన 1కి రు. 600/-
(కనీసం 6 ప్రకటనలు)

కొలతలు:
కాలం వెడల్పు 5 సెం. మీ.
కాలం నిడివి 23 సెం. మీ.
పేజీకి 3 కాలంలు

ఇతర వివరములకు దిగువవారికి వ్రాయండి:
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2
1-8-66 నుంచి ప్రకటనలన్నిటిమీదను 10% సర్చార్జి విధింపబడును.